**ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!**

# ధరణి లేకుంటే దగాకోరులే..



- పహాణీ, పటేళ్ల రాజ్యం మళ్లొస్తది
- భూ పంచాయితీలు మొదలవుతాయ్
- పైరవీకారులు, లంచావతారులు పుట్టుకొస్తారు
- కాంగ్రెస్‌ను నమ్మేది లేదంటున్న రైతులు

## రైతుల భూములు మాయమైతయ్..

తెలంగాణ ప్రభుత్వం ధరణి తీసుకొచ్చి రైతుల భూములకు భద్రత కల్పించింది. కాంగ్రెస్ నాయకులు ఉన్నదాన్ని తీసేసి కొత్తదాన్ని పెడ్తమంటున్నరు. ఉన్న దాన్ని తీసి కొత్తది పెట్టుడు ఎందుకు? ఇప్పుడు రైతులకు ధరణి మంచిగనే ఉందికదా? రెవెన్యూ విధానం ఉన్నప్పుడు రైతులకు తెలియకుండా దొంగ పాస్ బుక్కులు పుట్టించి రిజిస్ట్రేషన్లు చేసుకున్న రు. వీరికి రెవెన్యూ అధికారుల అండ ఉండడం తో ఇలాంటివి చానా చేసింండ్రు. ఈ సమస్యల న్నీ పోయేందుకే ప్రభుత్వం ధరణిని తెచ్చింది. ఇదొచ్చాక మా భూములు ఇతరులు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం లేకపోయింది. రైతులు భూములను స్వయంగా అమ్ముకుంటే తప్పా పట్టా పాస్ పుస్తకం మార్చే అధికారం ఏ అధికారికి లేదు. భూ రికార్డులో కౌలు రైతు పేరు నమోదు చేయడం మంచిదికాదు. ప్రస్తుతం భూ స్వాములు గ్రామాల్లో వ్యవసా యం చేసే పరిస్థితి లేదు. వారు తమ పొలాలను కౌలుకు వేసి ప్రతి ఏడాది కౌలు తీసుకుంటరు. భూస్వామి కౌలుదారు మనకు ప్రతి ఏడాది కౌలు ఇస్తున్నాడని భావించి పట్టణాల్లో ఉంటరు. పదేండ్ల తర్వాత వచ్చి చూస్తే కౌలు రైతు అసలు పట్టాదారుడు అయ్యే అవకాశం ఉంది. ధరణి తీసేస్తే పట్టదారుల భూములకు భద్రత కరువైతది. పాత విధానం అమల్లోకొస్తే పట్వార్లు చేసే తప్పులకు అసలు పట్టాదారుడు ఇబ్బంది పడే అవకాశం ఉంది. ధరణి పోర్టల్‌తో రైతులకు ఇబ్బందులు లేవు. ఇది తీసేస్తేనే ఇబ్బందులొస్తయ్. మల్ల రైతుల భూములు మాయమైతయ్. కాంగ్రెస్ నాయకులు ప్రతి సభలో పిచ్చిపట్టినోళ్లలాగా ధరణి తీసేస్తాం, పాత పట్వారీ, పటేల్ వ్యవస్థను తీసుకొస్తమని చెప్పి రైతులను భయాందోళనకు గురి చేస్తున్నరు. ధరణి ఉంటే వారికి నష్టమేంటి?

**- వెంకటరాజారెడ్డి, కాకులారం, గద్వాల మండలం**

## పట్టా మార్చాలంటే ప్రదక్షిణలే..



బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ రైతులకు ఎంతో చేస్తోంది. ఇచ్చి వచ్చినంక భూముల కొనుగోలు, అమ్మకాలు సులభమైనయ్. గతంలో భూమి రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే అలంపూర్ రిజిస్టర్ ఆఫీసుకి మల్ల తాసీల్దార్ ఆఫీస్ సుట్టూ తిరగాల్సి వచ్చేది. వాళ్లకు పైసలిచ్చేది. భూమి రిజిస్టేషన్ అయ్యాక వారం పదిరోజులకు వచ్చిన రిజిష్టర్ డాక్యుమెంట్లు పట్టుకొని పట్టామార్చనిక్కె తాసీల్దార్ ఆఫీస్ చుట్టూ తిరగాల్సి వచ్చేది. నేను భూమి ఫలానా వ్యక్తి నుంచి కొన్నాను అని తాసీల్దార్ ఆఫీస్‌లో దరఖాస్తు చేసుకుంటే వాళ్లు మళ్లీ ఫాం8 ద్వారా భూమి అమ్మిన వ్యక్తికి నోటీసులు ఇచ్చి అమ్మిన వ్యక్తి తాసీల్దార్ ఎదుట భయాన పలకాలి. అధికారులకు డబ్బు ముట్టజెప్పిన తర్వాత పూర్తిస్థాయి పాస్‌బుక్ చేతికొచ్చేది. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదు. ఒక్క రోజులోనే అన్ని పనులు అయిపోతున్నయ్. స్లాట్ బుక్ తప్పా ఎవరికీ నయాపైసా ఇవ్వాల్సిన అవసరం లేదు. అదే రోజు ప్రొసీడింగ్ చేతికొస్తుంది. పోస్ట్‌లో పాస్‌పుస్తకం నేరుగా ఇంటికి వస్తుంది. ధరణి రైతుల పాలిట వరం.

**-గోవర్ధన్‌రెడ్డి, పెద్దదిన్నె, ఇటిక్యాల మండలం**

## దళారీలొస్తరు.. దగా పడాల్సిందే..



భూముల బదలాయింపు, అమ్మిన తర్వాత వీఆర్‌వో మొదలుకొని ఆర్డీవో వరకు డబ్బులు చెల్లిస్తేనే పట్టా మార్పిడి జరిగేది. కాళ్లరిగేలా తిరిగినా పనిచేసేవారు కాదు. వీఆర్వోలు ఒకరి పొలం మరొకరికి బదలా యించి నానా ఇబ్బందులు పెట్టింండ్రు. అలాం టి పరిస్థితి రైతులు పడకూడదని తెలంగాణ వచ్చినంక ముఖ్యమంత్రి కేసీఆర్ ధరణి తీసుకొచ్చిండు. ఇది వచ్చాక ఇబ్బందులు లేవు. స్లాట్ బుక్ చేసుకుంటే పట్టా బదులా యించేలా చేశారు. దలారీ వ్యవస్థ పోయింది. నేరుగా రైతు ఉంటే పని పూర్తయ్యేలా చేసింండ్రు. కాంగ్రెసోళ్లు మాత్రం ధరణి తీసేసి భూమాత పోర్టల్ తెస్తామని చెప్తున్నరు. దీంతో మళ్లీ దలారీ వ్యవస్థ వచ్చి రైతులు దగా పడ్తరు. ముఖ్యమంత్రి కేసీఆర్ ధరణి తీసుకొచ్చి చాలా మంచిపని చేసిండు. దీనితోనే భూములకు రక్షణ దొరికింది.

**- సంజీవ్, రైతు, గోకులపాడు, మానవపాడు మండలం**

## లంచాలిచ్చి.. ఆఫీసుల చుట్టూ తిరగాలి



ధరణి తీసేసి పాత రెవెన్యూ విధానాన్ని తీసుకొస్తమని సీఎల్పీ నేత బట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అంటున్నరు. దీన్ని తీసేస్తే రెవెన్యూ కార్యాలయాల్లో దళారులు రాజ్యమేల్తరు. రైతులు భూ సమస్యలపై ఫిర్యాదు కోసం కార్యాలయాల చుట్టూ తిరగాలి. అప్పుడు పైసా లేనిదే పని కాదు. అటువంటప్పుడు పేదవాళ్ల పరిస్థితి ఏంటి. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధరణి తీసుకొచ్చి రైతుల భూములకు భద్రత కల్పించింండ్రు. దీన్ని తీసేసి పటేల్, పట్వారీ వ్యవస్థను కాంగ్రెస్ తీసుకొస్తామంటుంది. వారి మాటతీరుతో రైతులు ఆందోళన చెందుతున్నరు. వాళ్లు ప్రశాంతంగా ఉండడం కాంగ్రెస్ నేతలకు నచ్చడం లేదు. అసలు ఈమాటలు మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులకు వ్యవసాయం అంటే తెలుసా, పాత రెవెన్యూ చట్టాల వల్ల రైతులు ఎంత ఇబ్బంది పడ్డారో వీరికి తెలియదా? భూస్వామి తమ భూమిని కౌలుకు వేస్తే ఒప్పందం చేసుకునేలా చట్టం తీసుకొస్తామని ఆ పార్టీ నాయకులు చెబుతున్నరు. కౌలు వేసే రైతులు ఒప్పంద పత్రం ఎలా రాయిస్తరు. ఒకవేళ అది రాసిస్తే కొన్నేండ్ల తర్వాత ఈ భూమి నాదని రెవెన్యూ అధికారులను సంప్రదిస్తే ఎలా? వారు విచారణ చేసే సమయంలో ప్రస్తుతం పొలం ఎవరు సాగు చేస్తున్నారని ప్రశ్నిస్తే కౌలు రైతు పేరే చెబుతారు. అలాంటప్పుడు అసలు భూస్వామి తన భూమిని కోల్పోవాల్సిందేనా? కాంగ్రెస్ నాయకులకు మతి ఉండే ఈ చట్టం తెస్తామంటున్నరా. ధరణి రాకతో రైతులు ఎంతమంది ఉన్నరు? వారికి ఏ శివారులో ఎంతభూమి ఉందనేది పూర్తిస్థాయిలో రికార్డుల్లో ఉంటుంది. దాన్ని తీసేసి పాత చట్టం తెస్తమంటున్నరు. ఇది అమలైతే రైతులు నిత్యం పొలాల కాడ కొట్లాడాల్సిందే. రైతుల భూములు వారికి తెలియకుండా ఇతరులకు ఆర్వోఆర్, పహాణీల్లో పేర్లు రౌండు చేసి ఇతరుల పేర్లు ఎక్కించే అవకాశం ఉంది. ఇది రైతు తెలిసి సరి చేసుకోవాలంటే లంచాలు ఇవ్వడంతోపాటు ఆఫీసుల చుట్టూ, అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. ఇలాంటి మాటలు మాట్లడే కాంగ్రెస్ నాయకులకు రైతులు బుద్ధి చెప్పాలి.

**- రాధాకృష్ణారెడ్డి, రైతు, బూరెడ్డిపల్లి, ధరూర్ మండలం**

## ప్రజలు, రైతుల నుంచి వ్యతిరేకత తప్పదు..



రైతు తన భూమిని కౌలుకిస్తే అనుభవదారు కాలంలో కౌలు రైతు పేరు వచ్చేది. దీని వల్ల పన్నెండేండ్లు ఆ రైతు కౌలు చేస్తే అనుభవందారు కాలంలో ఉన్నట్లయితే ఆయనకు హక్కులు వచ్చి భూమిని పట్టా చేయించుకునే అవకాశం వుండేది. కానీ ధరణి వచ్చాక అనుభవందారు కాలం తీసేశారు. దీంతో పట్టాదారు పొలాన్ని కౌలుదారు, వేరేవాళ్లు పట్టా చేసుకోనిక్కె రాదు. పట్టాదారు వ్యాపార, ఉద్యోగాల కోసం దూర ప్రాంతాల్లో ఉన్నా వారి భూమి భద్రంగా ఉండేందుకే ధరణి. ఇది వచ్చాక భూ తగాదాలు కనిపిస్తలేవు. గతంలో ఊకె నా పొలం వేరేవాళ్ల పేర చేసింండ్రు.. నా భూమి లాక్కున్నరు అని కొట్టుకునేటోళ్లు. కేసులు పెట్టుకునేటోళ్లు. బ్యాంకు లోన్ తీసుకోవవడానికి సులువైంది. పైరవీకారులు పట్టాదారు ప్రమేయం లేకుండా భూములు మాయం చేయనిక్కె ఆస్కారం లేకుండాపోయింది. రిజిస్ట్రేషన్ చేసిన వెంటనే పాసుబుక్కును పొందొచ్చు. ధరణికి ముందు ఒకసారి రిజిస్ట్రేషన్, ఒకసారి మ్యూటేషన్ జరిగేది. దీంతో శానా ఇబ్బందులు పడ్డం. ధరణి రద్దుచేస్తే రైతులు, ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుంది. ఎందుకంటే ధరణి వల్లే నేడు సామాన్యుడు సైతం తాసీల్దార్ కార్యాలయానికి నేరుగా వెళ్లి గంటలోనే రిజిస్ట్రేషన్ చేసుకొని పాసుబుక్కు పొందుతున్నడు.

**- మదన్‌మోహన్‌రెడ్డి, రైతు, పైపాడు**

## వీఆర్వోల పెత్తనం షురూ ఐతది..



ధరణి యాప్ పోతే రైతుల జీవి తం ఆగమై తది. తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణి యాప్ వల్ల వీఆర్‌వోల పెత్తనం తొలిగి పోయింది. గతంలో వాళ్లు ఒక రి పొలాన్ని ఇంకొకరి పేర రాసేవారు. సర్వే నెంబర్లను తారుమారు చేస్తూ రైతులను అనేక రకాల ఇబ్బందులకు గురిచేసేవారు. ధరణి యాప్ వచ్చాక, వీఆర్వోలను తీసేశాక రైతులకు చాలా బాధలు తప్పినయ్. ధరణి రాకముందు రిజిస్ట్రేషన్ ఆఫీసుల చుట్టూ తిరుగుతూ, దళారులకు, రిజిస్ట్రేషన్ చేసే సార్లకు ముడుపులిచ్చి వారాలు, నెలలు తిరిగేవాళ్లం. అయినా పని అయ్యేది కాదు. ఒకవేళ కొత్త ప్రభుత్వం వచ్చి ధరణి యాప్ తీసేస్తే రైతులు ఆగమైతరు. తలారులు, వీఆర్‌వోలు, దళారులంతా ఏకమై రైతులను ఇబ్బంది పెడ్తూ వాళ్ల చుట్టూ తిప్పుకుంటరు. ధరణిపై ఝూటామాటలు చెప్పే నాయకులకు దాని వల్ల కలిగే ఉపయోగాలను చెప్తే బాగుంటది. ధరణి యాప్ జబ్‌తక్ హై.. తబ్ తక్ కిసాన్ జిందాహై..

**-చిరుసాగర్, యువరైతు**